Newspaper coverage of

**"Demonstration on biocontrol agents for management of rugose spiralling whitefly in coconut and oil palm" in Andhra Pradesh**

ఆంధ్రప్రభ Estd. 1938 Journalism first!
శ్రీకాకుళం
SRIKAKULAM
శుక్రవారం 1 నవంబర్ 2019 12 పేజీలు

## దోమపోటుకు నివారణా చర్యలు

రణస్థలం, అక్టోబర్ 31 (ప్రభ న్యూస్): ఇటీవల కాలంలో కొబ్బరి పంటకు ఉధృతంగా వ్యాపిస్తున్న రుగోస్ సర్పిలాకార తెల్లదోమ నివారణకోసం కొబ్బరి పరిశోధన కేంద్రం(కోచీ) వారి ఆర్థిక సహాయంతో నివారణా చర్యలు చేపడుతున్నట్లు నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చరల్ ఇన్సెక్ట్ రిసోర్స్ శాస్త్రవేత్త కె. సెల్వరాజ్ అన్నారు. స్థానిక వెంకటరావుపేట గ్రామంలో రైతు డి. వీరారెడ్డికి చెందిన కొబ్బరి తోటలో రుగోస్ తెల్లదోమ నివారణకు ఇంకర్షియా గాడిలోపే అనే పరాన్న జీవి గుడ్లను నిరోధిస్తుందని అన్నారు. తమ పరిశోధనలో భాగంగా జిల్లాలో మొదటిసారిగా ఈ పరాన్న జీవులను విడుల చేస్తున్నామని, సుమారు నెల రోజులు వ్యవధిలో ఇవి తోటంతా వృద్ధి చెంది రుగోస్ ఉధృతిని తగ్గిస్తాయని పేర్కొన్నారు. వీటిని జిల్లావ్యాప్తంగా విడుదల చేస్తామని ఆముదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బి. చిట్టిబాబు, ఎం. రాజ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ ఫౌండేషన్ ప్రాంతీయ మేనేజర్ ఆర్. హరిబాబు, సమన్వయకర్త పి. తవిటినాయుడు, కొబ్బరి రైతులు పాల్గొన్నారు.



**Newspaper: Andhra Prabha (Telugu), Title: Whitefly Management Practices**

ఈనాడు
శ్రీకాకుళం
శుక్రవారం 1 నవంబరు 2019 16 పేజీలు



వెంకటాపుపేటలో కొబ్బరితోటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

## తెల్లదోమ విషయంలో అప్రమత్తంగా ఉండాలి

రణస్థలం, న్యూస్‌టుడే: కొబ్బరి తోటల్లో ఉధృతంగా వ్యాపిస్తున్న రుగోస్ సర్పిలాకార తెల్లదోమ విషయంలో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాస్త్రవేత్త కె.సెల్వ రాజ్ అన్నారు. రణస్థలం మండలంలోని వెంకటాపుపేట గ్రామంలో స్థానిక రైతుల కొబ్బరి తోటలను గురువారం ఆయన పరిశీలించారు. రుగోస్ తెల్లదోమ నివారణకు ఎన్కార్సియా గాడిలోపె అనే పరాన్న జీవులను విడిచిపెట్టాలన్నారు. ఈ సందర్భంగా కొన్నింటిని విడిచిపెట్టారు. ఈ పరాన్న జీవి తోటలో ఉన్న తెల్లదోమ గుడ్లను తిని దోమ ప్రభావాన్ని తగ్గిస్తుందన్నారు. ఎన్కార్సియా పరాన్న జీవి ఒక్కొక్కటి సుమారు 200 పరాన్న జీవులుగా నెల రోజుల వ్యవధిలో వృద్ధి చెంది, తోటంతా విస్తరిస్తుందన్నారు. జిల్లాలో తొలిదశ పరిశోధనలో భాగంగా ఎన్కార్సియా పరాన్నజీవులను వెంకటాపుపేట కొబ్బరి తోటల్లో విడుదల చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఆనాపల్లి వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త ఎం.విశాలాక్షి, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**Newspaper: Eenadu (Telugu), Title: Be Alert on Rugose Whitefly**

సాక్షి 24|7
శ్రీకాకుళం
శుక్రవారం 1-11-2019
SRIKAKULAM
గరిష్ఠం 29.0° / కనిష్ఠం 25.0°

# కొబ్బరిలో రూగోస్ తెల్లదోమ నివారణ చర్యలు

రణస్థలం: ఇటీవల కాలంలో కొబ్బరి తోటల్లో ఉధృతంగా విస్తరిస్తున్న రూగోస్ సర్పిలాకార తెల్లదోమ నివారణకు కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డ్ కోచీ సాయంతో చర్యలు తీసుకుంటున్నామని నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చర్ ఇన్‌సెక్ట్ రీసోర్సెస్ (ఎన్‌బీఏఐఆర్) శాస్త్రవేత్త డాక్టర్ కె.సెల్వరాజ్ తెలియజేశారు. మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో డి.వీరారెడ్డికి చెందిన కొబ్బరితోటలో రూగోస్ తెల్లదోమ నివారణకు "ఎన్ కార్షియా గాడిలోపే" అనే పరాన్న జీవులను గురువారం విడిచిపెట్టారు. ఈ పరాన్న జీవి తోటలోని రూగోస్ తెల్లదోమ గుడ్లను తినడం ద్వారా ఉధృతిని తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఎన్.కార్షియా పరాన్న జీవి ఒక్కొక్కటి సుమారు 200 పరాన్న జీవులుగా నెలరోజుల్లో తోటంతా విస్తరిస్తుందన్నారు. జిల్లాలో పరిశోధనలో భాగంగా ఎన్ కార్షియా పరాన్న జీవులను వెంకటరావుపేట తోటల్లో విడుదల చేయడం జరిగిందని వివరించారు. అనకాపల్లి వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త యం.విశాలాక్షి మాట్లాడుతూ తమ పరిశోధనల్లో ఐసీరియా ఫ్యూమెసెరేషియా అనే శిలీంద్రాలపై పరిశోధన చేస్తున్నామని, కొబ్బరిలో సర్పిలాకార తెల్లదోమ నివారణకు ఇది ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చిట్టిబాబు, డాక్టర్ ఎన్.రాజ్‌కుమార్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రాంతీయ మేనేజర్ ఆర్ హరిబాబు, సమన్వయకర్త తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



రైతుకు పరాన్న జీవులు అందిస్తున్న శాస్త్రవేత్తలు

**Newspaper: Sakshi (Telugu), Title: Rugose Whitefly Management Practices in Coconut**